# కేసీఆర్‌కు భారీ మెజార్టీ ఖాయం

- భారీ మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించాలి
- ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచించాలి
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో భారీ ర్యాలీ, ఇంటింటా ప్రచారం



మనోహరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి, హాజరైన ప్రజలు

మనోహరాబాద్, నవంబర్ 5: గజ్వేల్ నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్ గెలుపొందడం ఖాయమని, భారీ మెజార్టీని కేసీఆర్‌కు అందివ్వాలని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం రంగాయిపల్లి, కొనాయిపల్లి (పీటీ), ధర్మరాజుపల్లి, మనోహరాబాద్, కాళ్లకల్ గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీ, రోడ్‌షో, ఇంటింటా ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రతి గ్రామంలో



బైక్ ర్యాలీలో ఎలక్షన్‌రెడ్డి

ప్రజలు బీఆర్‌ఎస్ శ్రేణులకు బ్రహ్మరథం పట్టారు. డప్పుచప్పుళ్లతో, ఆడపడుచులు బోనాలతో సందడి చేశారు. పలు గ్రామాల్లో బైక్ ర్యాలీలు కొనసాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏండ్లు కాంగ్రెస్, బీజేపీ పాలనలో తెలంగాణను ఆగం చేశారని, ఎన్నో కష్టాలు పడ్డామన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను పదేండ్లలో అభివృద్ధి పథంలో నిలిపారని కొనియాడారు. తెలంగాణ పల్లెల్లో తాగడానికి నీళ్లులేక అల్లాడిపోయామని గుర్తు చేశారు. కేసీఆర్ ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చి ఆడపడుచుల నీటి కష్టాలను తీర్చారన్నారు. బోరుబావుల వద్ద కరెంట్ లేక రైతులు పడిన అవస్థలు వర్ణనాతీతమన్నారు. నేడు తెలంగాణ పండించిన పంట దేశానికే అన్నపూర్ణగా మారిందన్నారు. వడ్లు కొనమని కేంద్రం మొండికేస్తే రైతులకు నష్టం కలగకుండా తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. అన్ని సర్వేలు బీఆర్‌ఎస్ గెలుస్తుందని తేల్చిచెబుతున్నాయన్నారు. ఐదేండ్లకోసారి ఎన్నికల సమయంలో మోసపూరిత మాటలతో ఓట్లు అడుక్కునే వారిని నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ర్యాకల శేఖర్‌గౌడ్, మండలాధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు రతన్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ పురం నవనీతారవి ముదిరాజ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఎంపీటీసీ లతావెంకట్‌గౌడ్, సర్పంచ్‌లు నాగభూషణం, ప్రభావతి నర్సింహులు ముదిరాజ్, మహిపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు ధర్మేందర్, వెంకట్, మహేందర్‌గౌడ్, నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, పెంటాగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి, భిక్షపతి, నాగిరెడ్డి, జావిద్‌పాషా, ఇర్ఫాన్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్న క్షేత్రం.. భక్తజన సంద్రం

**స్వామివారి దర్శనానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు**



స్వామి వారి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

చేర్యాల, నవంబర్ 5: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. మమ్మేలు మల్లన్న స్వామి అంటూ భక్తుల మల్లన్న నామస్మరణతో శైవక్షేత్రం పులకరించింది. స్వామి వారి ఉత్సవాలు ముగిసినప్పటికీ పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 15వేల మందికి పైగా భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో అలూరి బాలాజీ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతోపాటు మట్టి కుండల్లో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. రాతిగీరల వద్ద ప్రదక్షిణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మల్లన్న ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్ నీల శేఖర్, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి

## అభివృద్ధిని చూసే చేరికలు

గజ్వేల్‌అర్బన్, నవంబర్ 5: తెలంగాణలో అభివృద్ధిని చూసిన ఇతరులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఎన్నికల మున్సిపల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి, ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి సమక్షంలో వైస్ చైర్మన్ జకియోద్దీన్ ఆధ్వర్యంలో చెందిన కాంగ్రెస్ క్రియాశీలక కార్యకర్తలు శ్రీకాంత్‌గౌడ్, స్వామిగౌడ్, అల్వాల మహేశ్, నరసింహచారిలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధించిందన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌తోపాటు జిల్లా దవాఖాన, సమీకృత కార్యాలయ భవన సముదాయాలు, సమీకృత మార్కెట్లు, రింగురోడ్డు తదితర అభివృద్ధి పనులు గజ్వేల్‌లో జరిగాయని తెలిపారు. ఇతర ఏపార్టీలు అధికారంలో ఉన్నా గజ్వేల్ చీకటిలోనే ఉండేదన్నారు. సీఎం కేసీఆర్‌ను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు బబ్బూరి రజిత, బాలమణి, సీనియర్ నాయకుడు విరాసత్‌అలీ, హజ్ కమిటీ సభ్యుడు జాఫర్‌ఖాన్, వార్డు అధ్యక్షుడు కుమ్మరి పోచయ్య, ప్రధాన కార్యదర్శి జుబేర్, మంగలి సాయి, మంగలి కృష్ణ, మొసిన్, నర్సింలుగౌడ్, ప్రశాంత్‌గౌడ్ తదితరులున్నారు.

## బీఆర్‌ఎస్ ముమ్మర ప్రచారం

చేగుంట, నవంబర్ 5 : బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని ఉల్లితిమ్మాయిపల్లి, అనంతసాగర్‌లో ఆదివారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ మాజీ సొసైటీ చైర్మన్ కోమండ్ల నారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, సుభాష్‌రెడ్డి, వైస్ చైర్మన్ పట్నం తానీషా, ఎంపీటీసీలు నవీన్, హోళియనాయక్,నాయకులు అంజిరెడ్డి, గాండ్ల నందము, బక్కి రమేశ్, వడ్డె పల్లి నర్సింహులు, ప్రశాంత్, బోండ్ల నార్సింహులు,బోనగిరి నర్సింహులు, నదీం, నల్ల నాగరాజు, పిష్ వెంకటితో పాటు పలువురు నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఉల్లితిమ్మాయిపల్లిలో బీఆర్‌ఎస్ నేతల ప్రచారం

## కురుమలకు రాజకీయ ప్రాధాన్యం

- కోకాపేటలో సంఘ భవనానికి స్థలం, నిధులు మంజూరు
- పింఛన్ రాని మహిళలకు 'సౌభాగ్యలక్ష్మి'
- తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రజలకు ఉచిత వైద్యం
- బీరప్ప గుళ్లకు నిధులిస్తా
- నియోజకవర్గ కురుమల ఆత్మీయ సభలో జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో అభివాదం చేస్తున్న జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

జనగామ, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గొల్లకురుమలకు రాజకీయ ప్రాధాన్యం లభించిందని జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జనగామలోని సాయిరాం కన్వెన్షన్‌లో కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెల్లి సంపత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ కురుమల ఆత్మీయ సమ్మేళనానికి భారీ సంఖ్యలో హాజరైన హాజరైన కురుమలు కారు గుర్తుకే ఓటేసి పల్లాను గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పల్లాకు ఘనస్వాగతం పలికిన కురుమలు ఆయనకు గొర్రె పిల్లను బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం, సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు కర్రె శ్రీనివాస్, జూకంటి లక్ష్మి, పేర్ని స్వరూప, బాల్దె కమలమ్మ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జల్లి సిద్ధయ్య, మండల శ్రీరాములు, మేకల రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ భూమి ఉన్నా, లేకున్నా రైతు బీమా తరహాలో ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల కేసీఆర్ బీమా, తెల్ల రేషన్‌కార్డుదారులకు రూ.15లక్షల వైద్య బీమా సదుపాయం కల్పిస్తూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించామన్నారు. జనగామలో బీరప్ప ఆలయాల నిర్మాణం, మండల కేంద్రాలు, గ్రామాల్లో కురుమ సంఘాల కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని తెలిపారు. నియోజకవర్గాన్ని శాసించే సంఖ్యలో కురుమలు కౌన్సిలర్లుగా, ముఖ్యమైన పదవుల్లో ఉన్నారని, కొమురవెల్లి ఆలయ చైర్మన్ పదవి సహా కార్పొరేషన్ పదవులు, చట్టసభల్లో ప్రతినిధ్యం వహించే స్థానాల అంశాన్ని అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గాలోని కురుమలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించేలా చొరవ తీసుకుంటానన్నారు. కురుమల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని, తనను ఆదరించి దీవిస్తే కోరినవన్నీ చేసిపెడుతానన్నారు. గొర్రెల పంపిణీతో గొల్లకురుమలకు ఆర్థిక భరోసా కల్పించారని, కోకాపేటలో కురుమ భవనానికి రూ.500 కోట్ల విలువైన 500 గజాల స్థలంతో పాటు నిధులు ఇచ్చారన్నారు. రూ.11వేల కోట్లతో రెండు విడతలుగా గొర్రెలు పంపిణీ చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా పథకాలను అందజేస్తున్నారన్నారు. కురుమలకు మంచి నాయకత్వ పటిమ ఉందని, తనను భారీ మెజార్టీతో గెలిపించి దీవించాలని కోరారు. సమ్మేళనంలో కురుమ సంఘం నాయకులు చిన్నం నర్సింహులు, జూకంటి శ్రీశైలం, బాల్దె సోమయ్య, కర్రె కృష్ణ, నాగులపల్లి శ్రీశైలం, కేమిడి ఉపేందర్, దామెర మల్లికాంభ, జూకంటి తిరుపతి, మేకల సంతోష్, బండ వెంకటేశం, పర్వతాలు, సేవెల్లి మధు, దేవునూరి సతీశ్, జాయ శ్రీశైలం ఉన్నారు.

### పల్లా రావడం మన అదృష్టం

బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లాకు మద్దతు ఇద్దాం.. కురుమలంతా ఐక్యంగా ఆయన గెలుపు కోసం తీర్మానం చేశామని కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం అన్నారు. రాజేశ్వర్‌రెడ్డిని స్వయంగా సీఎం కేసీఆర్ జనగామ పంపించారని, ఆయన ఇక్కడి అభ్యర్థి కావడం జనగామ నియోజకవర్గ ప్రజల అదృష్టం అన్నారు. ఎమ్మెల్యే అయితే రాష్ట్రంలో జనగామకి తప్పకుండా ప్రత్యేక గుర్తింపు వస్తుందన్న విశ్వాసం ఉన్నదన్నారు. కురుమలను పల్లా కంటికి రెప్పలా కాపాడుకుంటారని, కేసీఆర్ మనసున్న మారాజు.. నిండు అసెంబ్లీలోనూ యాదవుల గొప్పతనం గురించి గొప్పగా మాట్లాడారని, తెలంగాణ గొల్ల, కురుమల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కురుమలకు ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించిన ఘనత కేసీఆర్‌కు దక్కిందని, బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.